# దీపం చెప్పిన కతలు

గోపిని కరుణాకర్

## పీలేరు తల్లి!



ఉరుములతో మెరుపులతో ఆకాశం ఉగ్రమొచ్చినట్టుండాది.

గుడిమెట్ల మింద కుర్చున్న దీపాలు గాలికి రెపరెపలాడతా వుండాయి.

''అక్కా.... నువ్వు పీలేరులో జరిగిన కత చెప్పినావు గదా! నేను పీలేరు తల్లి కత చెప్తాను'' అనింది ఎగవింటి దీపం.

''పీలేరా...? అది ఊరు పేరు గదా!'' అనింది దిగవింటి దీపం.

''ఊరుపేరు గాదు నదిపేరు. పిలి అంటే నెమిలి. నెమిలి కంట్లో నుంచి ఏరు పుట్టింది. ఏటిగెడ్డనే ఉండాది కాబట్టి ఊరి పేరు పీలేరైంది'' అని చెప్పింది ఎగవింటి దీపం.

''ఈ రాళ్ళసీమలో నదులెక్కడ వుండాయే తల్లీ! ఏరులేగదా వుండేది. నాలుగు చినుకులు పడితే గలగలా ఊపిరిపోసు కుంటాయి. నాలుగు దినాలు ఎండకాస్తే పురిట్లోనే కండ్లుమూ స్తాయి'' అనింది దిగవింటి దీపం.

''పీలేరు అట్లాగాదులే! రైతు గొంతెత్తి అమ్మా పీలేరుతల్లీ! పంటలు మలమలా మాడిపోతా వుండాయి... రా తల్లీ! అని పిలిస్తే, ఇద్దో వస్తా వుండాను అని గలగలా పరుగులు పెట్టు కుంటా వచ్చేదంట'' అనింది ఎగవింటి దీపం.

''పిలిస్తే పీలేరు పరిగెత్తుకుంటా వచ్చేదా! భలే ఇచ్చిత్త రంగా వుండాదే నువ్వు చెప్పేది'' అనింది కండ్లు ఇంత చేసుకోని మిద్దింటి దీపం.

''అవునక్కా... పిలిస్తే చాలు పరిగెత్తుకుంటా వచ్చేదంట. నీటి పింఛాన్ని పురివిప్పి రాళ్ళమింద నృత్యం చేసేదంట. ఇప్పుడు మీకు ఆ పీలేరు తల్లి కతే నేను చెప్పబొయ్యేది'' అనింది ఎగవింటి దీపం.

* * *

ఉత్తీత సంజీవిని పుల్లతో నేలమింద పొడుగ్గా గీత గీసింది.


వాన పడినప్పుడు పీలేరు తల్లి ఊపిరిపోసుకుని గలగలా రాళ్ళమింద దరువేస్తా నీటి గొంతెత్తి పాటపాడతా వున్నింది.

రైతు పెళ్ళాం పసుపు కుంకాలతో పీలేరు తల్లికి నలుగుపెట్టి కప్పూర హారతి పట్టింది. పట్టుకోకా, రైకా సాంగెం పెట్టింది.

రైతు మోకాలు లోతు నీళ్ళల్లోకి దిగినాడు. పరవళ్ళు తొక్కతా పాదాలని తాకిన ఏరుని దోసిట్లోకి తీసుకుని ముద్దుపె ట్టుకున్నాడు. దోసిలి వడ్ల గింజలతో నిండిపోయింది.

ఒగరోజు

పచ్చని పచ్చిక బీళ్ళల్లో కొర్రుకు (ఇంద్రధనస్సుకి) చినుకుల ఉయ్యాల కట్టుకోని భలే కుశాలగా ఊగతా వున్నింది పీలేరు తల్లి.



ఆదావన పగిడి దొర గుర్రమేసుకోని పోతా వున్నేడు. పీలేరు తల్లిని చూసి ఆగినాడు. దొరను చూసి గబుక్కున ఉయ్యాల దిగింది.

పగిడి దొరకు పీలేరు తల్లిమీద మనసైంది. గుర్రం దిగి దెగ్గిరికి వచ్చినాడు.

''ఏ ఊరు చిన్నదానా నీది? నీ పేరేమి?'' అని అడిగినాడు పగిడి దొర.

''నేను ఆదిశేషుడి కొండల్లో పుట్టినాను. అక్కదేవతల్లో కడగుట్టిదాన్ని. నాపేరు పీలేరు'' అని చెప్పింది పీలేరు తల్లి.

''ఎక్కడ పుడితే ఏముండాది? ఎక్కడ్నో ఒగచోట నువ్వు సంగమించాల్సిందేగదా! ఒకని పంచకు చేరాల్సిందే గదా! నన్ను పగిడి దొర అంటారు. నేను పోతుపాళెం దొరవారిని. నన్ను మనువాడతావా?'' అని అడిగినాడు.

మనువనే మాటకు పీలేరుతల్లి వొళ్ళు పలపలా పూలు రాలినట్టు పులకరించింది. తలెత్తి పగిడి దొరను చూసి చూడకనే రెప్పలు సిగ్గుతో వాలిపోయినాయి.

పగిడి దొర చెయ్యి పట్టుకున్నాడు. వొంట్లో మెరుపు మెరిసింది.

కౌగిట్లోకి తీసుకుని చెంపకు చెంపని ఆనించి, ''అయితే పెండ్లి చేసుకుందామా?''అని అడిగినాడు.

''నిన్ను పెండ్లి చేసుకోవాలంటే నువ్వు నాకు ఒగ మాట ఇవ్వాలి'' అనింది.

''మాటేగదా... చేతిలో చెయ్యేసి ఇస్తాను. ఏమి కావాలో చెప్పు? నువ్వు కావాలంటే నా పాణమైనా నీకు ఇస్తాను'' అని వెనక్కు జరిగి వొరలోనుండి పట్టాకత్తిని తీసి అన్నేడు పగిడి దొర.

''రైతుకోసం నన్ను దేవుడు పుట్టించినాడు. రైతు పిలిస్తే నేను పరుగులు పెట్టాలి. ఎందుకు? ఏమి? అని నన్ను అడగకూడదు. పొయ్యేదానికి వీల్లేదని నన్ను కట్టడి చెయ్యగూడదు. చెయ్యనని మాటిస్తేనే నిన్ను మనువాడతాను'' అనింది పీలేరుతల్లి.

''ఓసి... ఇంతేగదా! నిన్ను కట్టడి చెయ్యనుగాక చెయ్యను'' అని చేతిలో చెయ్యేసినాడు పగిడి దొర.

''మాట ఇచ్చినట్టుగాదు. గొంతు మింద కత్తి పెట్టినా మాటమింద నిలబడాలి. మాట తప్పితే ఒక్కక్షణం గూడా నీ దెగ్గిరుండను'' అనింది.

''నేను పగిడి దొరను. నాది మాటంటే మాటే'' అన్నేడు.

అట్లా పీలేరుతల్లికి మాటిచ్చినాడు పగిడి దొర. బలపచ్చ పూలను దండగా గుచ్చి పీలేరు తల్లి మెడలో వేసి మనువాడినాడు.

ఏట్లోకి దిగి పాయలుపాయలుగా తోసి నీటి గజ్జెలు తీసుకుని కాళ్ళకు కట్టుకునింది పీలేరుతల్లి.

గలగలా గజ్జెలు మోగించుకుంటా గుర్రమెక్కింది.

ఆయమ్మ అడుగుపెట్టినప్పట్నుంచి ఆ రాజ్జెంలో కరువనేదే లేకుండా పొయింది. పగిడి దొర ఇంట్లో సిరులు కురిసినాయి. గలగలా నీటి గజ్జెలు మోగిస్తా దేవిడీ అంతా తిరగతా వుండేది పీలేరు తల్లి.

రైతు పిలిచినప్పుడు ఉగ్రమొచ్చినట్టుండేది. ఎవుర్ని పలకరించేదిగాదు.

వొళ్ళంతా పసుపు పూసుకుని తలకుపోసుకునేది. జుట్టుకు సాంబ్రాణి పొగేసి, పాయలు పాయలుగా ఎంతో ఓపిగ్గా చిక్కు తీసుకునేది. చిక్కంగా కండ్లకు కాటిక దిద్దేది. జడలో తంగేడిపూలను ముడుసుకునేది.

గలగలా నీటి గజ్జెలు మోగించుకుంటా రైతు దెగ్గిరికి పరుగులు పెట్టేది.

ఇట్లా కొంతకాలం గడిచింది.

పగిడిదొర ఎన్నాళ్ళని వుగ్గపట్టుకోని వుంటాడు? దానికితోడు ఆ రాజ్జెంలో పీలేరు తల్లిమింద లేనిపోనివి కైగట్టుకునే వాళ్ళు. కతలు కతలుగా చెప్పుకునేవాళ్ళు.

''పట్టపు దొరసాని ఇడిచేసిన ఆడది మాదిరి అట్లా తిరగొచ్చా? కట్టుబాట్లు ఏమైతాయి?'' అని సంగం పెద్దలు పగిడి దొరను నిలదీసినారు.

''ఆడ ఎవుర్నో మిండగాడ్ని మరిగింది. వాని కోసం పోతా వుండాది'' అని సామాన్య జనం చెవులు కొరుక్కున్నేరు.

ఆ మాటలు పగిడి దొర చెవినపడినాయి.

మాట ఇచ్చినాడు కాబట్టి పగిడిదొర నోరుతెరిసి అడగలేకపోతా వుండాడు. చేతిలో చెయ్యేసినాడు కాబట్టి ''పొయ్యేదానికి వీల్లేదని'' కట్టడి చెయ్యలేకపోతావుండాడు.

పీలేరు తల్లి ఎక్కడికి పోతిందో? ఏం చేస్తిందో? తెలుసుకోవాలనిపించింది. మిండగాడ్ని మరి గుండేదే నిజమైతే అక్కడ్నే నరికి పూడ్చిపెట్టి రావాల్లని వేటకొడవలిని చేతపట్టుకోని గుర్రమెక్కినాడు పగిడిదొర.

గలగలా నీటిగజ్జెలు మోగించుకుంటా గుండ్లమింద ఎగరతా దూకతా వెనక్కి తిరిగి చూడకుండా పరుగులుపెడతా వుండాది పీలేరుతల్లి.

ఆగమేఘాలమీద పరిగెత్తతా వుంటే గుర్రంమింద ఆయమ్మని అందుకోలేకపోతా వుండాడు పగిడిదొర. ఇంతలో పొద్దుపొయింది. ఒగ మలుపు తిరిగి మెరుపు మెరిసినంతలో మాయమైపొయింది పీలేరుతల్లి. ఆ అడవిలో ఎట్లాపోవాలో, ఏం చెయ్యాలో దిక్కుతెలీలేదు పగిడి దొరకు.

''నన్ను ఏమార్చి మాయమైపోతిందా! తెల్లవారినాక ఈదావనే తిరిగొస్తింది గదా! ఇక్కడ్నే నరికి పూడ్చిపెడతాను'' అని మొనుసులో కసిగా అనుకున్నేడు.

గుర్రం దిగి గుబురుగా వుండే రెప్పాల మానెక్కి కూర్చున్నాడు పగిడిదొర.

పరుగులు పెట్టుకుంటా రైతు దెగ్గిరికి పొయింది పీలేరుతల్లి.

* * *

తూరుపున పటమెగిరింది.

గలగలా గజ్జెలమోత వినిపించింది. ఉలిక్కిపడి లేసినాడు పగిడిదొర.

## 'భీర' సమీరే...

డర్నా మనా హై అంటూ కొప్పడే సమీరారెడ్డికి రొమాంటిక్ సీన్లంటే చాలా భయమట. ముద్దుముద్దుగా తనే చెప్పింది. జో డర్‌గయా సమ్‌ఝో వో మర్‌గయా అంటూ టైటిల్ నంబర్‌లో హాట్ హాట్‌గా నర్తించిన సమీరా 'నిన్నటి కత' సంజయ్‌గుప్తా సినిమా ముసాఫిర్‌లో ఓ ముద్దు సీన్‌లో నటించడానికి భీతహరిణిలా వొణికిపోయిందట. 'ఇంకేం చూడొద్దు, ఆలోచించొద్దు, ఇది జస్ట్ అనదర్ సీన్ అనుకుని చేసెయ్యంటూ' అంతా పరిపరి విధాల చెప్పాక ధైర్యం తెచ్చుకు నటించిందిట. తీరా చూస్తే షాట్ అదిరిందిట. ఇది చదివి మీరేం కంగారుపడొద్దు. ఇవన్నీ సినిమా ప్రమోస్‌లో భాగాలు. నిర్మాతలు ఇలాగే మనకు చెవిలో క్యాబేజీలు పెట్టేందుకు కృషి చేస్తూ వుంటారు. అయినా డరేందుకు సమీరాకేం ఖర్మ? డర్‌తే గిర్‌తే అది అనిలే కావాలి, పెళ్లీడుకొచ్చిన కూతురు ఎక్కడ తిట్టిపోస్తుందోనని...

సమ్‌ఝో!!

గుట్టదిగి వస్తావుండాది పీలేరుతల్లి.

సరసరా మానుదిగి దావకి అడ్డంగా వేటకొడవలిని పట్టుకోని నిలబడినాడు.

పగిడిదొరను చూసి నిశ్చలకపాయింది పీలేరు తల్లి.

నీ ఆటలు నాదెగ్గిర సాగవు. ముందు ఎక్కడికి పొయ్యి వస్తావుండావో చెప్పు?'' అని కోపంగా గద్దించినాడు పగిడిదొర.

పీలేరు తల్లి మూగెద్దు మాదిరి తల వంచుకునింది.

''ఎవుడికి కొంగేసి వస్తావుండావే... !'' అని కాకరించి ఉమ్మినాడు.

ఆ మాటకి గుడ్లురిమి చూసింది పీలేరుతల్లి.

''ఎందుకు? ఏమి? అని అడగనని మాట ఇచ్చినావు గదా'' అనింది.

''మాటిస్తే... నువ్వు కట్టుబాట్లు తప్పుతావా? నువ్వు దేవిడీ విడిచి పరుగులు పెట్టేదానికి వీల్లేదు'' అన్నేడు.

''కట్టడి చెయ్యనని చేతిలో చెయ్యేసినావు. మరచిపోయినావా? అయినా... నన్ను కట్టడి చెయ్యడానికి నువ్వెవరు? గలగలా పరుగులు పెట్టడం నా సహజగుణం. మాట తప్పినావు కాబట్టి ఇంగొక్క క్షణం నీ రాజ్జెంలో వుండను'' అని గిరుక్కున వెనక్కి తిరిగింది పీలేరు తల్లి.

''నువ్వెక్కడికే పొయ్యేది?'' అని పటపటా పొండ్లు కొరకతా జడని వడిసిపట్టుకున్నాడు.

వేటకొడవలి పైకెత్తి 'కోబలి కోబలి' అని కిక్కిరిస్తా ఒక్క వేటుకి తల నరికినాడు.

తల ఎగిరి అంతదూరంలో పడింది. మొండెం నుంచి జివ్వున నెత్తురు ఎగజిమ్మింది.

అప్పటికి పగిడిదొర కసి తీరింది.

రెండుసార్లు నోరు తెరిసి కండ్లల్లో పాణం వొదిలింది పీలేరుతల్లి.

కుంటెడు నేల నల్లగా నెత్తురు మడుగు కట్టింది.

గుంతలోడి తలని మొండాన్ని పూడ్చిపెట్టి, చేతులకి అంటుకొన్న మన్నుని ఇదిలించుకోని పగిడి దొర గుర్రమెక్కి పాళేనికి యలబారిపాయినాడు. కోటగుమ్మంలో అడుగుపెట్టినాడో లేదో నెత్తురు కక్కోని సచ్చినాడు పగిడిదొర.

ఆ రాజ్జెంలో మనుషుల్ని మనుషులు పీక్కుతినే కరువు పెట్టింది. కోటగోడలు బీటలువారి జిల్లేడు చెట్లు మొలిచినాయి.

కొంతకాలానికి,

పీలేరు తల్లిని పూడ్చిపెట్టిన తావన వెదురు మొలకలు మొలిసి మోసులేసినాయి. చూస్తా చూస్తా వుండంగానే గెనుపులేసుకుంటా సరసరా పెరిగిపాయినాయి.

ఏడెకరాల నేలంతా వెదురుగుమి చిక్కంగా అల్లుకునింది.

గాలివాటానికి ఊగతా 'కిర్రు కిర్రు' అని గొంతెత్తి ఎవురినో పిలుస్తా వున్నింది.

ఒగరోజు కట్టెలు కొట్టుకునేదానికి రైతు అడివికొచ్చినాడు.

ఎంత గొంతుచించుకోని పిలిచినా పీలేరు తల్లి పరుగులు పెట్టుకుంటా రాకపోవడంతో కరువుపెట్టింది. అడివికిపొయ్యి కట్టెలు కొట్టి అమ్ముకోని బతకతా వుండారు రైతు, రైతు పెళ్ళాం.

పూలమ్మినచోటనే కట్టెలమ్మాల్సి వచ్చింది.

మిట్టమద్దేన్నం అయింది. ఎండ నిప్పులు చెరగతా వున్నింది.

ఎండకు గొడుగుపట్టినట్టుండాది వెదురుగుమి.

ఆ నీడన పైగుడ్డ పరిచి తలకింద మచ్చుకొడవలిని పెట్టుకోని పడుకున్నాడు రైతు.

చల్లని నీడన వొళ్ళు మరిసి నిద్దరపాయినాడు.

కొంచేపటికి ఎవరో పిలిచినట్టనిపిస్తే ఉలిక్కిపడి లేసి చుట్టు చూసినాడు. వెదురుపొద 'కిర్రుకిర్రని' గాలికి ఊగతా వున్నింది.

వొళ్ళు జల్లుమనింది. పైగుడ్డ ఇదిలించి పైకి లేసినాడు. పొద్దువాలడంతో ఎండగూడా తగ్గింది.

ఎప్పట్నించో పిల్లనగట్టె కావాలని రైతు కొడుకు సతపోరతా వున్నేడు. వొట్టిచెయ్యి లావు వెదురు బొంగుని తెగనరుక్కోని, కట్టెలమోపు నెత్తిన పెట్టుకోని ఇంటికొచ్చినాడు.

వెదురు బొంగుని నున్నగా జివిరి, వళ్ళంతా బొక్కలు కాల్చినాడు.

పిల్లనగట్టెని చూసి భలే కుశాలపడిపాయినాడు రైతు కొడుకు.

ఒగరోజు గొడ్లని మేపతా కొమ్మమింద కుర్చోని పిల్లనగట్టెని పెదాలకి ఆనించి ఊదినాడు.

పాట పాణం పోసుకునింది.

అడివంతా పలవరించింది. చెట్లు గలగలా వూగినాయి.

గొడ్లు మేయడం మరిసి మొరలెత్తి పిల్లనగట్టె పాటని ఆలకిస్తా వుండాయి.

నెమళ్ళు పురివిప్పి ఆడినాయి.

నెమలి ఆటను చూసేదానికి ఎక్కనుంచో మోడాలొచ్చి వాలినాయి. గాలెమ్మ సల్లంగా రెక్కలు ఆడించింది.

పలపలా చినుకులు రాలినాయి.

వొళ్ళు మరిసి పిల్లనగట్టెని ఊదతానే వుండాడు.

వాన ఇంగా ఇంగా పెవలమైంది.

వానలో తడిసిన పాట పుట్టమన్ను మాదిరి పలవరించింది.

నెమలి కంట్లో నుంచి ఊపిరిపోసుకునింది పీలేరుతల్లి. గలగలా గజ్జెలు మోగించుకుంటా పరుగులు పెట్టింది.

నీటి పింఛాన్ని పురివిప్పి ఆడింది.

రాళ్ళను మీటతా రాగాలు తీసింది.

ఎగరతా దూకతా జింకపిల్ల మాదిరి రైతు దెగ్గిరికి పరుగులు పెట్టింది పీలేరు తల్లి.

రైతు పెళ్ళాం పసుపు కుంకాలతో నలుగు పెట్టింది. కప్పూర హారతినిచ్చింది. పట్టుకోకా రైకా సాంగెం పెట్టింది.

రైతు మోకాలు లోతు నీళ్ళల్లోకి దిగినాడు.

పరవళ్ళు తొక్కతా పాదాలని తాకిన పీలేరు నదిని దోసిట్లోకి తీసుకుని, ''ఎన్నాళ్ళయింది నా తల్లీ నిన్ను చూసి'' అని కండ్ల నీళ్ళు పెట్టుకోని పసిబిడ్డని ముద్దుపెట్టుకున్నెట్టు ముద్దు పెట్టుకున్నేడు.

దోసిలి వడ్లగింజలతో నిండిపోయింది.

ఆపొద్దుట్నుంచి పీలేరుతల్లి తన జాడింటి పచ్చని పరిమళ్ళను, ఆకు తోటలను, పూల తోటలను పూసింది, కాసింది, పండింది.

జింకలూ, పులులూ, ఏనుగులూ, ఎనుపోతులూ, దుప్పులూ,కణుతులూ, కాకులూ, గద్దలూ, గువ్వలూ, గోరువంకలూ, చిలకలూ, కోకిలలూ పీలేరుతల్లిని గొంతు తడుపుకొనేవి. చేపలూ, ఎండ్రకాయలూ, నత్తగువ్వలూ, నీరుగుట్టి పాములూ కంటికి కనిపించని జీవరాసులతో కూడిన సమస్త ప్రపంచం పీలేరు తల్లి కడుపులో పుట్టి, పెరిగి, కండ్లు మూస్తా వుండాయి.

''ఇది ఇప్పటి కతగాదు. ఆశేషుడి కొండలు పుట్టంగా పుట్టిన కత'' అని కత చెప్పింది ఎగవింటి దీపం.

★



## హ్యాండ్ వాష్ తప్పనిసరి

దాదాపుగా 95 శాతం మంది టాయిలెట్‌కు వెళ్లిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుంటారని అమెరికన్ సొసైటీ ఆఫ్ మైక్రోబయోలజీ పరిశోధకులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ''నీవు అనారోగ్యం పాలయ్యావా! అయితే చేతులను శుభ్రపరుచుకోవడంలో చాలా నిర్లక్ష్యం చేసుంటావ్'' అని కూడా మందిలిస్తున్నారు. చేతులను సరిగ్గా శుభ్రపరుచుకోని కారణంగా బాక్టీరియా విస్తృతంగా వ్యాపించి తీవ్ర అనారోగ్యం బారిన పడేలా చేస్తుంది. చేతులు కడుక్కోవడం అంటే నీటిలో చేతిని ముంచితే చాలులే అనుకునేవారూ చాలామందే ఉంటారు. భోజనసమయంలో సబ్బును ఉపయోగించకుండా చేతులను కడుక్కుంటే ఆహార పదార్థాలకు బాక్టీరియా వ్యాపించి ఆహారాన్ని కలుషితం చేస్తుంది. చేతులను శుభ్రపరుచుకోవడానికి కనీసం 30 సెకన్ల సమయాన్ని కేటాయించుకోవాలి. ముందుగా గోరువెచ్చని నీటిలో చేతులను ముంచి తర్వాత చల్లని నీటితో శుభ్రపరుచుకోవడం ద్వారా బాక్టీరియా నశిస్తుంది. యాంటీబాక్టీరియల్ సోప్ కానీ హెర్బల్ సోప్‌కానీ ఉపయోగించి చేతుల ముందు, వెనకల, వేళ్ల సందులు, గోర్లు శుభ్రపరుచుకోవాలి. వాష్ చేసుకున్న తర్వాత మెత్తని క్లాత్‌తో చేతులు పొడిగా వుండేలా తుడుచుకోవాలి. నీటితో చేతులను శుభ్రపరుచుకోవడానికి వీలుకాని పరిస్థితుల్లో యాంటీబాక్టీరియల్ హాండ్ శానిటర్స్ ఉపయోగించి చేతులను శుభ్రపరుచుకోవచ్చు.